



దేవీచౌక్‌లో అమ్మవారికి కుంకుమ పూజలు చేస్తున్న దృశ్యం.. భక్తుల రద్దీ

మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

దేవీచౌక్‌లో అంబరాన్నంటిన దసరా సంబరాలు.. పోటెత్తిన భక్తజనం

రాజమహేంద్రవరంసిటీ, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా విజయదశమి ఉత్సవాలు జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికే ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాల వద్ద ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. అలాగే ప్రసిద్ధి చెందిన అమ్మవారి ఆలయాల వద్ద వైభవంగా దసరా సంబరాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. నిడదవోలు కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో తొమ్మిదో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా రాజమహేంద్రవరం దేవీచౌక్‌లో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు, అర్చనలు జరిగాయి. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు తుది దశకు చేరుకోవడంతో భక్తులు భారీగా ఇక్కడకు తరలివస్తున్నారు. ఆలయం వద్ద భారీ సెట్టింగ్‌లు, విద్యుత్ దీపాలంకరణ, దేవతామూర్తుల చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో బుధవారం రాజమహేంద్రవరం, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. గురువారం దశమి వేడుకలకు సర్వం సిద్ధం చేశారు.





తిరుపతి విమానానికి వాటర్ క్యాన్ ఆన్‌తో స్వాగతం.. జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు

నమో వేంకటేశాయ!

రాజమండ్రి- తిరుపతి మధ్య విమాన సర్వీసు ప్రారంభం

మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు

భూగర్భ జలాల మెరుగుదలకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

రాజమహేంద్రవరం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా, సహేతుక విధానంలో ముందడుగు వేయడానికి సమగ్ర నివేదికను సిద్ధంచేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం సంబంధిత శాఖలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపునకు ముందుగా వాస్తవ పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలోని 478 చెరువులకు సంబంధించి వివరాలు అందాయని, మిగతా 843 చెరువుల పరిస్థితిని వారంలో నివేదించాలన్నారు. మండల స్థాయిలో నీటి పారుదల, డ్వామా, భూగర్భ జలాల శాఖలతో కూడిన బృందం సమగ్ర వివరాలను సేకరించడంలో స్థానిక రైతాంగాన్ని కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. మట్టి తొలగింపు, కాలువలకు మరమ్మతులు, చెరువులు, జలాశయాల పునరుద్ధరణ, పరీవాహక ప్రాంతాల అభివృద్ధి వంటి చర్యల ద్వారా భూగర్భ జలాల్లో పెరుగుదలను సాధించే అవకాశం ఉందని కలెక్టర్‌కి అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జేసీ మేఘస్వరూప్ పాల్గొన్నారు.



నిడదవోలు పట్టణం తీరుగూడెంలో బుధవారం జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న మంత్రి దుర్గేష్

జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి రూ.15 వేలు ఆదా

: నిడదవోలులో మంత్రి దుర్గేష్

నిడదవోలు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు విస్తృత లాభాలు చేకూరుతాయని మంత్రి దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని తీరుగూడెంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఇంటింటా పాంప్లేట్లు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రతి కుటుంబానికి సుమారు రూ.15 వేల వరకు ఆదా అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై, ఇతర వస్తువులపై జీఎస్టీ గణనీయంగా తగ్గిందన్నారు. ఈ కార్యక్రమాలకు ముందు అంబేడ్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు విప్లవాత్మకమైన మార్పు

నిడదవోలు, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయ్యిందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు విప్లవాత్మకమైన మార్పు అని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని తీరుగూడెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో 35 వేల మందికి రూ.15.31 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఇచ్చిన హామీకి కట్టుబడి పెన్షన్లు అందిస్తోందన్నారు. మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి పాల్గొన్నారు.

జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై విస్తృత ప్రచారం చేయాలి

- కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం రూరల్ అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 22 నుంచి ప్రభుత్వం అమలులోకి తెచ్చిన జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. అక్టోబరు 19 వరకు వివిధ రూపాల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు, అనుబంధ శాఖల సిబ్బంది ప్రజల్లోకి వెళ్లి తగ్గించిన ధరల లభ్యతపై స్పష్టత కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఉత్పత్తులు తగ్గించిన రేట్లలో అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని చెప్పారు.. రూరల్ మండలం హుకుంపేట పంచాయతీ పరిధిలోని కాపులపేటలో కొలపాటి మంగాయమ్మకు వృద్ధాప్య పింఛను అందజేశారు. అలాగే జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మూర్తి, మండల ప్రత్యేకాధికారి జ్యోతి, ఎంపీడీవో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, పంచాయతీ కార్యదర్శి కాశీవిశ్వనాథం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



హుకుంపేటలో మంగాయమ్మకు పింఛను అందజేసి, మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి

తొలి రోజున 93 శాతం పింఛన్ల పంపిణీ

రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జిల్లాలో తొలి రోజు బుధవారం రాత్రి 8 గంటల సమయానికి 93.67 శాతం పూర్తి చేశారు. జిల్లాలో వివిధ కేటగిరీల్లో 2,35,502 మంది లబ్ధిదారులు ఉండగా 2,20,592 మందికి రూ.96 కోట్ల 18 లక్షల 75 వేలను అందజేశారు. రాజమహేంద్రవరం అర్బన్ మండలం తొలి స్థానంలో నిలవగా.. గోపాలపురం, కోరుకొండ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.



లక్షన్నరకు చేరువలో వెండి!

రోజురోజుకు మెరిసిపోతున్న బంగారం ధరలు

రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : వెండి ధరలు తళతళ మెరిసిపోతున్నాయి. కిలో వెండి ధర కేవలం 9 నెలల్లో సుమారు రెట్టింపు అయింది. ఈ ఏడాది జనవరి 1న రూ. 88,400గా ఉన్న ధర ఉన్న కిలో వెండి ధర మంగళవారం ఏకంగా రూ.1 లక్షా 49వేల 200 అయింది. ఇక కేవలం 800 పెరిగితే రూ.లక్షన్నర అయిపోతుంది. ఇటీవల వెండి ధరలు కూడా వెనక్కి ఒక్క అడుగు వేస్తే ముందుకు పది అడుగులు వేసినట్టు కనిపిస్తోంది. అటు బంగారం ధరలు కూడా రోజురోజుకు మెరిసిపోతున్నాయి. ఇవాళ 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం రూ.1,09,300కి చేరింది. అంటే కేవలం ఒక గ్రాము బంగారం 10 వేల 930 పలు కుతోంది. 10 గ్రాముల 24 క్యారెట్ ధర రూ.1,19,240 చేరింది. ఒక గ్రాము 24 క్యారెట్ బంగారం ధర రూ.11,924 పలుకుతోంది. ఈ ధరలు ఇలా ఎంత పెరుగుతాయో అంచనా ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఐనా మార్కెట్‌లో వినియోగదారులు బంగారాన్ని కొంటున్నారు.



ఖాదీ సంత బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ సోము

స్వదేశీ స్ఫూర్తినింపడానికే ఖాదీ సంత

నేడు, రేపు జరిగే సంతను విజయవంతం చేయండి : ఎమ్మెల్సీ

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య పోరాటంలో స్వదేశీ నినాదం గట్టిగా పనిచేసిందని, ఇప్పుడు వికసిత్ భారత్ కోసం స్వదేశీ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్తూ గురు, శుక్రవారాల్లో ఖాదీ సంతను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలిపారు. రాజమహేంద్రవరంలో సుబ్రహ్మణ్యం మైదానంలో బుధవారం ఓకల్ ఫర్ లోకల్ పేరిట ఖాదీ సంతలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నాయకులు తపన చౌదరి, బొమ్ముల దత్తు, రొంగలి గోపి, అడబాల రామృకృష్ణ, నర్శిపల్లి హారిక, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, యానాపు యేసు, కాలేపు సాయి, వీరాంజనేయులు, కురగంటి సతీష్, బోడపాటి ముత్యాలరావు, మద్దిపాటి రజిని, శెట్టిపల్లి శివనాగరాజులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో సోము మాట్లాడుతూ ఖాదీయే కాకుండా స్వదేశీ ఉత్పత్తులు ఏవైనా వినియోగించుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించడానికే ఇది నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో 10 సీసీఐలకు తాత్కాలిక అనుమతులు

- జిల్లా కలెక్టర్ కీర్తి

రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బాలల సంరక్షణ సంస్థ (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్-సీసీఐ)ల రిజిస్ట్రేషన్లకు 22 దరఖాస్తులు వచ్చాయని, 10 సంస్థలకు తాత్కాలిక అనుమతులు మంజూరు చేశామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. బొమ్మూరులోని కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సిఫార్సు కమిటీ సమావేశం బుధవారం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి చేకూరి మట్లాడుతూ చైల్డ్ హోమ్‌లలో ఉన్న పిల్లల్లోని సృజనాత్మక శక్తిని గుర్తించి, ఆ దిశగా వారిని ప్రోత్సహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 18ఏళ్ల నిండి చదువు పూర్తి చేసుకున్న వారికి వికాస ద్వారా ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రస్తుతం మూడు ప్రభుత్వ, ఏడు ప్రైవేటు హోమ్‌లకు మాత్రమే అనుమతి ఇచ్చామన్నారు. మిగతావారు లోపాలను సరిదిద్దుకొని మళ్లీ దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు ఉందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్, అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని పార్వతి పేపర్ కటింగ్ ఆర్ట్‌తో రూపొందించిన దుర్గామాత

దివాన్‌చెరువు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): శక్తి ఆరాధనకు ప్రాధాన్యమిచ్చే శరన్నవరాత్రుల్లో పదో రోజైన బుధవారం మహానవమి సందర్భంగా అమ్మవారు మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. దివాన్‌చెరువులోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయం సముదాయంలో కొలువై ఉన్న శ్రీ కాశీఅన్నపూర్ణాదేవి, లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవార్లను మహిషాసురమర్ధినిగా అలంకరించి పూజలు నిర్వహించారు. అలాగే పాలచర్లలోని శ్రీసాయిదుర్గ అభయాంజనేయస్వామి ఆలయం వద్ద దుర్గమ్మ తల్లి మండపంలో దుర్గాష్టమి సందర్భంగా మంగళవారం రాత్రి భక్తులు బోనాలు సమర్పించారు. అలాగే స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గమ్మ తల్లి మండపాలను భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. అలాగే శ్రీరాంపురం, శ్రీకృష్ణపట్నం, తుంగపాడు గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారికి విశేష, కుంకుమ పూజలు జరుగుతున్నాయి.

బిక్కవోలు: గ్రామంలోని జువ్వలదొడ్డిలో ఉన్న శ్రీరాజరాజేశ్వరి పీఠంలో అమ్మవారు భగలముఖీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ అవతారంలో అమ్మవార్ని దర్శించడం వల్ల శత్రు, గ్రహ, పిశాచి బాధలు తొలగి సుఖసంతోషాలతో వుంటారని పీఠాధిపతి దేవరభొట్ల ప్రభాకర శర్మ తెలిపారు. ప్రాచీన గోలింగేశ్వరస్వామి ఆలయంలో పార్వతీ దేవికి లక్ష కుంకుమార్చన జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోకవరం: గోకవరంలోని వీరభద్రుడి గద్దెలో కనకదుర్గమ్మ మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ఆర్యవైశ్య సంఘం మహిళలు నిమ్మకాయలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయార్చకులు కుంకుమ పూజలు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోపూజ జరిపారు.

కడియం: మండలంలోని కడియం, వీరవరం, దుళ్ల, మురమండ, జేగురుపాడు, మాధవరాయుడుపాలెం, వేమగిరి, బుర్రిలంక, కడియపుసావ రం, కడియపులంక అపర్ణా సమేత అనంతేశ్వరస్వామి ఆలయంలో అపర్ణాదేవి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

మహిషాసురమర్దినిగా జగన్మాత

» అమ్మవారి ఆలయాల్లో పూజలు
» ఘనంగా దుర్గాష్టమి వేడుకలు
» పదోరోజు శరన్నవరాత్రి ఉత్సవాలు

అనపర్తి: మండలంలోని రామవరం, కుతుకులూరు, పెడపర్తి గ్రామాల్లో పీఠాలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుతుకులూరులో ఎమ్మెల్యే దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంతో బీజేపీ జిల్లా కార్యదర్శి గొల్లు హేమతులసి, కర్రి చిన్నారెడ్డి తదితరులు న్నారు. అనపర్తిలోని ఓం శక్తి సత్సంగం, త్రిశక్తి పీఠాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామవరంలోని శ్రీదేవి ఆలయంలో నిర్వహించిన చండీ హోమంలో బీజే పీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిడి సురేంద్రరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

కోరుకొండ: కోరుకొండలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఈ నగదును బుధవారం ఆయన సిబ్బంది ఆలయం వద్ద కమిటీ సభ్యులకు అందజేశారు. శర న్నవరాత్రుల సం దర్భంగా నిర్వ హించే అన్నసమా రాధనకు ఒక ట న్ను బియ్యాన్ని వి రాళంగా ప్రకటిం చారు. ఈ సంద ర్భంగా కమిటీ సభ్యులు శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నీరుకొండ బాబ్జి, బదిరెడ్డి దొర, రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


పాలచర్లలో అమ్మవారి బోనాలతో ఊరేగితున్న భక్తులు


కుతుకులూరులో ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులకు సత్కారం


రాజమహేంద్రవరంలోని సరస్వతీ ఘాట్ వద్ద శ్రీ జ్ఞాన సరస్వతి పీఠంలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్

జ్ఞాన సరస్వతికి మంత్రి దుర్గేష్ పూజలు

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక సరస్వతీ ఘాట్‌లోని శ్రీ జ్ఞాన సరస్వతి పీఠంలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు పీఠం వ్యవస్థాపకుడు తోట సుబ్బారావు, నాటక అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ జీవీ రమణ, శిఘాకొల్లి సీతారామాంజనేయులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. పూజల అనంతరం ఆలయాన్ని మంత్రి తిలకించారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యాక శ్రీ శృంగేరీ పీఠానికి అప్పగించాలని సంకల్పించడం ప్రశంసనీయమని సుబ్బారావును అభినందించారు. కార్యక్రమంలో ఆకుల వీర్రాజు, సూరపురెడ్డి తాతారావు, భమిడిపాటి రామకృష్ణమూర్తి, చిక్కాల బాబులు, పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నేను చెరుకూరి సీతారామలక్ష్మి W/o సత్యనారాయణ, నా యొక్క దస్తావేజులు డో.నెం.1161/1987 SRO 47/1-ఎ॥1-11సెం॥, 48/1-ఎ॥1-3 సెం॥, 47/3 ఎ॥0-09 సెం॥ 48/3 ఎ॥0-33 సెం. L.P.1964 ది.1987 జూలై 14వ తేదీన రిజిస్టర్ కాబడిన దస్తావేజులు కొండేపూడి నుండి సీతానగరం జిరాక్స్ నిమిత్తం మోటారు సైకిల్ పై ది.18-9-25 తేదీ ఉ.10॥గం.లకు వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెం.కు తెలియజేయగలరు.
Cell No.9640855338

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. ఇటీవల జరిగిన డీఎస్సీలో విజయం సాధించిన 58 మందిని స్థానిక ఎస్‌కేవీటీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఎమ్మెల్యే వాసు, శెట్టిబలిజ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులకు పార్కర్ పెన్నులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత ఇచ్చిన హామీ మేరకు బాబు ష్యూరిటీ-జాబ్ గ్యారెంటీని నిజం చేశారన్నారు. అవినీతికి తావులేకుండా డీఎస్సీ ప్రక్రియను చేపట్టారన్నారు. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక స్త్రీశక్తి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాలను అమలు చేసినట్టు చెప్పారు. రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం ద్వారా 10 లక్షల ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. కేంద్రం జీఎస్టీ తగ్గించడంతో ధరలు తగ్గాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం

ప్రపంచ వృద్ధుల దినోత్సవంలో డీఎల్ఎస్ఏ ప్యానెల్ న్యాయవాది సుజాత

రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని ప్యానెల్ న్యాయవాది సుజాత పేర్కొన్నారు. గౌతమి జీవకారుణ్య సంఘంలోని వృద్ధాశ్రమంలో నిర్వహించిన వృద్ధుల దినోత్సవానికి ఆమె విచ్చేశారు. వృద్ధులకు అందుతున్న సదుపాయాలపై ఆరాతీశారు. వృద్ధాశ్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం కల్చరల్: స్థానిక ఆర్యాపురం ఏబీ నాగేశ్వరరావు పార్కులోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ భవనంలో అశోక్‌కుమార్ జైన్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ సమావేశం నిర్వహించారు.75ఏళ్ల వయస్సు దాటిన వారిని సత్కరించి మెమెంటోలు అందజేశారు. అనంతరం సెప్టెంబరు నెలలో జన్మించిన వృద్ధులకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. సమావేశంలో సీనియర్ సిటిజన్స్‌కు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలని, రైళ్లలో గతంతో ఉన్న రాయితీలను వర్తింపజేయాలని తీర్మానించారు. పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పంతం కొండలరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో కాసాని శంకరరావు, బండి నరేంద్ర, మారిశెట్టి సత్యనారాయణ, జామిశెట్టి అప్పాజీ, గంతకూర అప్పారావు, జామిశెట్టి గాంధీ పాల్గొన్నారు. వెంకటేశ్వరనగర్‌లోని జవహర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 75 ఏళ్లు నిండిన వృద్ధులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వుండవల్లి సత్యనారాయణ,మాస్టర్ రాజు, భానుప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు భరోసా కల్పించడమే ధ్యేయం

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


బిక్కవోలులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మనోజ్‌రెడ్డి


అనపర్తి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) పేదలకు భరోసా కల్పించేందుకే ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పేరుతో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పొలమూరులో పలువురికి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. రామవరంలో టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు.కార్యక్రమాల్లో నాయకులు తేనెల శ్రీనివాస్, చింతా సురేష్‌రెడ్డి, కర్రి చిన్నారెడ్డి, ద్వారంపూడి ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బిక్కవోలు: బిక్కవోలులో సామాజిక పింఛన్లను నల్లమిల్లి మనోజ్‌రెడ్డి పంపిణీ చేశారు. మండలంలో 10488 మంది పింఛనుదారులు ఉండగా వారిలో 91శాతం మందికి పింఛన్లు అందజేశామని మిగిలిన వారికి శుక్రవారం పంపిణీ చేస్తామని ఎంపీడీవో వి.శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ సరెళ్ల సుమలత, నాయకులు పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, సింగారపు రామారావు, గ్రామ కార్యదర్శి డీఆర్ఎన్ పద్మజ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక 47వ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడం తమ బాధ్యత అని, ప్రజారోగ్యం విషయంలో కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, నాయకులు కవులూరి వెంకట్రావు, చిన్ని పాల్గొన్నారు. 50వ డివిజన్‌లో కాశి నవీన్‌కుమార్, మరుకుర్తి రవియాదవ్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. వారి వెంట చింతపల్లి నాని, ఎం.చంద్రశేఖర్, యేసు ఉన్నారు.


పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాసు

ఏఎస్పీ అర్జున్ ఉద్యోగ విరమణ



రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్)గా విధులు నిర్వర్తిస్తున్న ఎల్.అర్జున్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్పీ నరసింహకిషోర్ సత్కరించారు. ఆయన సర్వీసులో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.అలాగే ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐ డి.నాగేశ్వరరావును కూడా సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ఎన్‌బీఎం మురళీ కృష్ణ, ఏవీ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా శబరి


పరిమితికి మించి పడవపై ప్రయాణిస్తున్న లోతట్టు వాసులు

- చింతూరు వద్ద 36.5 అడుగులు
- ప్రమాదపుటంచున పడవ ప్రయాణం
- పరిమితికి మించి ఎక్కుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలు
- ఒకరికి పాము కాటు


కూనవరం వద్ద బ్రిడ్జి ఆనుకుని ప్రవహిస్తున్న శబరి నది

చింతూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): చింతూరు వద్ద శబరి ఉధృతి మరింతగా పెరిగింది. బుధవారం సాయంత్రం నీటి మట్టం 36.5 అడుగుల మేర ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి మంగళవారం రాత్రి 50అడుగులు మేర ప్రవహించగా బుధవారం సాయంత్రం 5గంటలకు ఉధృతి తగ్గి 45.5 అడుగులకు చేరుకుంది. అదే దశలో కూనవం వద్ద గోదావరి 47 అడుగుల మేర ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి తగుముఖం పట్టినప్పటికీ కూనవరం వద్ద శబరికి గోదావరి ఎగపోటునివ్వడంతో చింతూరు వద్ద శబరి పెరగడానికి కారణంగా మారింది. ఇక గడిచిన ఐదు రోజుల మాదిరిగానే బుధవారం కూడా చింతూరు మీదుగా ఒడిస్సాకు వెళ్లే 326వ జాతీయ రహదారితో పాటు చింతూరు వరరామచంద్రపురం, కూనవరం మండలాల నడుమ రాకపోకలు సాగడం లేదు. బుధవారం చింతూరులో వారాంతపు సంత కావడంతో గడచిన ఐదు రోజులుగా నిత్యావసర వస్తువులు కోసం ఇక్కట్లు పడుతున్న లోతట్టు వాసులు పెద్ద ఎత్తున చింతూరు సంతకు పడవలపై చేరుకున్నారు. నిత్యావర వస్తువులు కొనుగోలు చేసి తిరిగి వారంతా సోకిలేరు వాగు పడవపై దాటి వారి గ్రామాలకు చేరుకొనే దిశలో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. దీంతో చీకటి పడక ముందే ఇళ్లకు చేరుకోవాలన్న ఆత్రుతతో పరిమితిని మించి పడవ దాటారు. తాము ఎంత వారించినా తమ మాట ఎవరూ వినడం లేదని పడవ నిర్వాహకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా నర్సింగపేటకు చెందిన రవ్వ గంగయ్య పాము కాటుకు గురవడంతో అతడిని ముందుగా సోకిలేరు వాగుపై పడవ దాటించి అక్కడ నుంచి చింతూరు తరలించారు. అదే గ్రామంలో నిరీక్షణ కుమార్ బాగా నీరసించడంతో ఆ యువకుడిని కూడా సోకిలేరు మీదుగా ఆసుపత్రికి తరలించారు. నాటు పడవపై పరిమితి మించి ప్రయాణం చేస్తున్న నేపథ్యంలో చింతూరు తహశీల్దార్ సయ్యద్ హుస్సేన్‌ని ఆంధ్రజ్యోతి సంప్రదించగా వాగుల వద్ద సిబ్బందిని నియమించామని నియంత్రణ చేస్తున్నామన్నారు.

సంగమం వద్ద చేపల సందడి



ఒకవైపు శబరి, గోదావరి నదులు ఉధృ తంగా ప్రవహిస్తుంటే మరో వైపు ఆ నదుల సంగ మం వద్ద చేపలు సందడి చేశాయి. కూనవరంలోని ఈ రెండు నదుల కలయిక వద్ద చేపలు గుంపులు గుంపులుగా తిరుగుతూ చూపరులను ఆకట్టుకున్నాయి. భారీ చేపలు సైతం గోదావరి ఒడ్డు దగ్గరికి వచ్చి మళ్లీ గోదావరి వైపుకి వెళ్లే దృశ్యాలు పలువురిని అలరించాయి.

గోదావరి తగ్గుముఖం

కూనవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలో ఐదోసారి వచ్చిన గోదావరి వరద ఈసారి పూర్తిగా రైతులను నట్టేట ముంచింది. మిర్చి రైతులకు పూర్తి నష్టం వాటిల్లింది. బుధవారం ఉదయం నుంచి గోదావరి వరద క్రమేపీ తగ్గడం ప్రారంభించింది. 47.77 అడుగులు వచ్చిన గోదావరి బుధవారం సాయంత్రానికి మెల్లగా తగ్గుతూ 47 అడుగులకు చేరకంది. గిన్నెల బజారు, శబరి కొత్తగూడెం, ఉదయ్‌భాస్కర్ కాలనీలోని ఇళ్లు ముంపునకు గురయ్యాయి. వరదలను దృష్టిలో పెట్టుకుని ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ గాంధీబాబు ముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేశారు.


పంట నష్టం సహా పోలవరం ముంపు పరిహారం చెల్లించాలని జల దీక్ష చేస్తున్న చూటూరు వాసులు

పరిహారం చెల్లించాలని జలదీక్ష

చింతూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తమకు పంట నష్ట పరిహారంతో సహా పోలవరం ప్రాజెక్టు నష్ట పరిహారం చెల్లించాలని చూటూరు గ్రామానికి చెందిన ఆదివాసీ రైతులు, గ్రామస్తులు బుధవారం జల దీక్ష చేశారు. చూటూరులో వరద కారణంగా వరి పంటంతా నీట మునిగింది. దీంతో వారంతా నష్ట పోయారు. ప్రతి ఏటా ఇదే రీతిన తాము నష్ట పోవాల్సి వస్తోందని, ఇప్పటికైనా ప్రభుత్వం తమకు పంట నష్ట పరిహారంతో సహా పోలవరం పరిహారం కూడా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామస్థులు, రైతులు మునిగిన వరి పొలాల వద్దకు చేరుకొని నినాదాలు చేశారు.

మల్లెలు@1500

కాగడాలు రూ.1200,
జాజులు రూ.1000
పూల మార్కెట్‌కు దసరా శోభ


కడియపులంక పూలమార్కెట్

కడియం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): శరన్నవ రాత్రులు సందర్భంగా కడియపులంక అంతరాష్ట్ర పూలమార్కెట్‌లో శోభ సంతరించుకుంది. నవ రాత్రులులో భవానీభక్తులు, భక్తులు నిత్యం పూజల్లో భాగంగా పూల కొనుగోలుతో మార్కెట్ బిజీగా మారింది. గురువారం విజయదశమి సందర్భంగా షాపులు, ఇళ్ల అలంకరణలతో పాటు అమ్మవారి పూజకు కావాల్సిన పూల కొనుగోలు చేసే వారితో మార్కెట్ మరింత బిజీగా ఉంది. కడియపులంక అంతరాష్ట్ర పూల మార్కెట్‌లో పూలధరలు ఇలా ఉన్నాయి.

చామంతి (కిలో) రూ. 200-250	గులాబీ (100 పూలు) రూ.200
తెలుపు చామంతి (కిలో) రూ.300	డచ్ (20పూలు) రూ.350
నీలం చామంతి (కిలో) రూ.200-250	కనకంబరం (బారు-1) రూ.300-350
వైట్‌స్నోబాల్ చామంతి (కిలో) రూ.400	చిట్టిగులాబీ (కిలో) రూ. 425
పసుపు బంతి (కిలో) రూ.100-120	సెంటు గులాబీ (కిలో) రూ.250
ఎరుపుబంతి (కిలో) రూ.110 -130	కాగడాలు (కిలో) రూ.1,200
కలకత్తాబంతి (కిలో) రూ.120 -130	జాజులు (కిలో) రూ.1,000
లిల్లీ (కిలో) రూ.300	మల్లెలు (కిలో) రూ.1,500

బతుకమ్మ.. బతుకమ్మ..

ముగిసిన సంబరాలు



ఎటపాక, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): దేవీనవరాత్రుల సందర్భంగా విలీన మండలాల్లో పదిరోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు బుధవారంతో ముగిశాయి. ఆఖరిరోజు మహిళలు పెద్దఎత్తున రకరకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ఆటపాటలతో సందడి చేశారు. ఈ నేపథ్యంలోని మండలంలోని తోటపల్లిలో క్వింటాలన్నర వివిధ రకాల పూలతో 10 అడుగుల ఎత్తులో బతుకమ్మను తయారుచేశారు. మహిళలు కోలాటాలతో ఊరేగింపు కార్యక్రమంతో నిమజ్జనం చేశారు.

రేపటి నుంచి క్రీడాకారుల ఎంపిక

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండో విడత అండర్-14, 17, 19 బాలబాలికల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు కార్యదర్శులు శ్రీనివాస్, సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో టెన్నిస్,4న కాకినాడ డీఎస్‌ఏలో స్క్వాష్, రెజ్లింగ్, మోడ్రన్ పెంటాథ్లాన్, త్రైక్వాండో, సైక్లింగ్-రోడ్, ట్రాక్, స్కేటింగ్, కాకినాడ రాజా ట్యాంక్ ఆవరణలోని వైఎస్సార్ స్కేటింగ్ రింక్‌లో స్కేటింగ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలోని మహాత్మాగాంధీ ఎయిడెడ్ స్కూల్లో నెట్‌బాల్, 6న కాకినాడ డీఎస్ఏలో రగ్బీ, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, కాకినాడ రూరల్ ఎన్టీఆర్ బీచ్‌లో బీచ్ వాలీబాల్, 7న కాకినాడ డీఎస్‌ఏలో హాకీ, బేస్‌బాల్, స్విమ్మింగ్, డైవింగ్ ఎంపికలు జరుగుతాయి. ఆసక్తి కలవారు ఆయా తేదీల్లో ఉదయం 8.30 గంటలకు వేదికల వద్దకు హాజరుకావాలని కోరారు.

జగ్గంపేట శివారులో ఆడ శిశువు లభ్యం

కార్పొరేషన్(కాకినాడ), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా జగ్గంపేట శివారులో రోడ్డు పక్కన ఒక ఆడ శిశువు లభ్యమైందని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి సీహెచ్ లక్ష్మి తెలిపారు. మేడపాడు గ్రామానికి చెందిన వల్లూరి సురేష్ జూలై 31వ తేదీ రాత్రి పొలం పనులు ముగించుకుని వస్తుండగా రోడ్డు పక్కన పాపను గుర్తించి ఇంటికి తీసుకెళ్లాడని, అనంతరం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి ఆగస్టు 13న కాకినాడ శిశు గృహానికి అప్పగించినట్టు ఆమె బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పాప ఆరోగ్యం బాగోలేక కాకినాడ జీజీహెచ్‌లోని పీఐసీయూలో చికిత్స పొందుతోందన్నారు. పాప తల్లిదండ్రులు లేదా బంధువులు ఆధారాలతో 30రోజుల్లోగా ఐసీడీఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె కోరారు. లేనిపక్షంలో పాపను చట్టబద్ధంగా దత్తత ఇస్తామని స్పష్టం చేశారు.

కాలువలో దూకి వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

కాపాడిన స్థానికులు

నిడదవోలు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నిడదవోలు సమిశ్రగూడెం పైన ఉన్న ఆర్వోబీ పైనుంచి బుధవారం సుమారు 70 సంవత్సరాల వయసున్న వృద్ధుడు గోదావరి పశ్చిమ డెల్టా కాలువలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేశాడు. పక్కనే ఉన్న స్థానికుడు వాలా వెంకటేశ్వర్లు కాలువలోకి దూకి వృద్ధుడిని రక్షించాడు. వృద్ధుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన రేగడి సింహాచలంగా గుర్తించారు. ఒంటరితనం భరించలేక కాలువలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేసినట్టు సమాచారం.

రాజ్యసభలో కామర్స్ కమిటీ సభ్యుడిగా సతీష్‌బాబు



కాకినాడ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామకంలో భాగంగా రాజ్యసభలో కామర్స్ కమిటీ సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ నుంచి కాకినాడ జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు నియమితులయ్యారు. ఈ కమిటీలో రాజ్యసభ నుంచి 10 మంది నియమితులు కాగా అందులో సతీష్‌బాబుకు స్థానం లభించింది. ఈ మేరకు రాజ్యసభ పార్లమెంటరీ కమిటీ బుధవారం బులెటిన్ విడుదల చేసింది.

కలెక్టర్‌ను కలిసిన పాలెం సర్పంచ్ చంటి



కడియం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మాధవరాయుడుపాలెం సర్పంచ్ అన్నందేవుల వీరవెంకట సత్యనారాయణ(చంటి), ఎంపీటీసీ గొల్లపల్లి వెంకటేశ్వరరావు (శ్రీనివాస్), చంటి తనయుడు అన్నందేవుల రాజీవ్‌కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. గుడ్‌లక్ బేంబూ మొక్కను అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు



రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంస్థ భారత సంచార్ నిగమ్ లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్) ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక గోకవరం బస్టాండ్ వద్దనున్న బీఎస్ఎన్ఎల్ ఆఫీసులో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఐటీఎస్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మాతృసంస్థ అయిన టెలికం నుంచి బీఎస్ఎన్ఎల్ విడిపోయి 25సంవత్సరాలు పూర్తయిందని, ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ప్రత్యర్థుల ఆటుపోట్లను తట్టుకుంటూ ముందుకు సాగుతోందన్నారు. ఐఎఫ్‌టీవీ ఇంటర్నెట్ టీవీ ద్వారా తక్కువ టారిఫ్‌తో రూ.400కే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ప్రజలకు అందిస్తున్న బీఎస్ఎన్ఎల్ సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వీవీ సత్యనారాయణ, వైశైలజ, పమ్మిడి శ్రీనివాస్, శారదాదేవి, జయశ్రీ, వాసు, ఎంఎస్ఆర్‌వీ, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

జీఎస్టీ సర్దుబాటుతో మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు

ఎమ్మెల్యే బత్తుల, ఎమ్మెల్సీ సోము



రాజానగరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సర్దుబాటుతో ముఖ్యంగా మత్స్యకారుల కుటుంబాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు.మండలంలోని నందరాడ గ్రామంలో వ్యవసాయ, మత్స్య శాఖల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిద్దరూ ఎమ్మెల్యే బత్తుల, ఎమ్మెల్సీ సోము విచ్చేసి పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగానికి, ముఖ్యంగా ఆక్వా రైతులు, మత్స్యకారులకు చారిత్రాత్మక ఉపశమనం అందించేలా కొత్త జీఎస్టీ సర్దుబాట్లును చేసిందన్నారు. దీని వల్ల మత్స్య ఉత్పత్తులు, ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెరిగి కొత్త ఉద్యోగవకాశాలు, ప్రపంచ మార్కెట్‌లో మరింత పోటీ తత్వాన్ని సాధిస్తాయన్నారు. సముద్ర ఉత్పత్తులు, చేపలు, రొయ్యలు, చేప నూనెలు, సేంద్రియ సారాలు వంటి వాటిపై జీఎస్టీ 12శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం రైతుల భారం తగ్గించమే కాకుండా వారి జీవిత ప్రమాణాలను మెరుగుపరుస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి ఎన్.నిర్మలాకుమారి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, ఏపీ ఎంఐసీ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.దుర్గేష్, జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి టి.శ్రీనివాసరావు, పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




దుర్గమ్మ తల్లికి సారె తీసుకెళ్తున్న పెద్దాపురప్పాడు గ్రామస్తులు, సర్వాలంకరణలో అమ్మవారు

పెద్దాపురప్పాడు దుర్గమ్మ తల్లికి
భారీ సారె సమర్పణ

కరప, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పెద్దాపురప్పాడులో కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారికి బుధవారం గ్రామస్తులు భారీ సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామానికి చెందిన వందలాది మంది మహిళలు తమ శక్తికొలదీ పలు రకాల స్వీట్లు, పండ్లు, పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, ఇతర సారె తీసుకుని గంగమ్మ తల్లి గుడి వద్ద నుంచి భారీ ప్రదర్శనగా ఊరంతా తిరిగారు. అనంతరం దుర్గమ్మ గుడికి చేరుకుని సారె సమర్పించి భక్తితో పూజలు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో తొలిసారిగా అమ్మవారికి భారీ సారె సమర్పించినట్టు స్థానిక పెద్దలు తెలిపారు. అర్చకుడు సతీష్ అమ్మవారికి పూజాదికాలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. గ్రామ పెద్దలు బిరుదా వెంకటరెడ్డి, నల్లా పట్టాభిరామయ్య, వాసిరెడ్డి సత్తిబాబు, చిన్న, నాగేష్, బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నడకుదురులో దుర్గామాత మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గణపతి నగర్ కొత్త దిబ్బలు వీధి నుంచి భక్తులు భారీ సారె తీసుకొచ్చి అమ్మవారికి నివేదించారు. ఆదివారం భారీ అన్నసంతర్పణ నిర్వహిస్తున్నట్టు వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాసలపు విష్ణు తెలిపారు. కరప శివాలయంలో పర్వతవర్ధినీదేవి మహిషాసురమర్దినిగా భక్తులకు అభయమిచ్చారు.



భక్తుల పాలిట కల్పవల్లి
బాలాత్రిపురసుందరి

కాకినాడ సూర్యారావుపేటలో వెలసిన అమ్మవారు

ఉత్సవ కమిటీ చైర్మన్, సభ్యులు, ఈవో ఆధ్వర్యంలో వైభవంగా దేవీ శరన్నవరాత్రులు

కాకినాడ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రెండు శతాబ్దాల క్రితం కాకినాడ సూర్యారావుపేటలో వెలసిన శ్రీబాలాత్రిపురసుందరి అమ్మవారు భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వెలుగొందుతున్నారు. 18వ శతాబ్దంలో కోమిరెడ్డి జమిందారు వద్ద గుమస్తాగా ఉన్న హేజేబు బ్రాహ్మణ వంశస్థులైన భానుసుందరం భూమి తవ్వకాల పనులు చేయిస్తున్న సమయంలో అమ్మవారి విగ్రహం బయటపడింది. భానుసుందరం సోదరుడైన భామయ్య కలలో కనిపించి తాను బాలాత్రిపురసుందరి అమ్మవారిని అని, తనకు ఆలయం కట్టించాలని కోరినట్టు స్థల పురాణం ద్వారా అవగతమవుతోంది. దీంతో కోమిరెడ్డి జమిందారు ఆజ్ఞతో హేజేబు వంశస్తులు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఆలయాన్ని నిర్మించారు.

అప్పటి నుంచీ భక్తులకు అమ్మవారి నిదర్శనాలు చాలా కనిపించాయి. భామయ్య నిద్రిస్తున్నప్పుడు అమ్మవారి గజ్జెల చప్పుడు, ఒక్కోసారి గాజుల చప్పుడు కూడా వినిపించేదట. ఆ తర్వాత భామయ్య కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అగ్నికి ఆహుతి కాగా తానూ అగ్నికి ఆహుతి కావాలని మంటల్లో దూకుతుండగా అమ్మవారు వచ్చి కాపాడారంట. అదే సమయంలో ఆలయంలో అర్చకునికి అమ్మవారి ముక్కు బాసర కనిపించక బాధపడుతుండగా, భామయ్యను రక్షించడానికి వెళ్లినప్పుడు అక్కడ పడిపోయిందని అమ్మవారు కలలో కనిపించి చెప్పారట. దీంతో అర్చకుడు భామయ్య ఇంటికి వెళ్లి బూడిదైన స్థలంలో వెదుకుతుండగా అమ్మవారి ముక్కు బాసర మెరుస్తూ కనిపించిందట.

అప్పటి నుంచీ బాలాత్రిపురసుందరి అమ్మవారు ఎన్నో వేల కుటుంబాలకు ఇలవేల్పుగా మారింది. భక్తుల పాలిట కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కరుణామూర్తి అయ్యింది. కాకినాడకు కల్పవల్లిగా విశేష పూజలు అందుకుంటోంది. ఆనాటి నుంచి ప్రతిఏటా బాలాత్రిపురసుందరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జీ, కార్యనిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజు చౌదరి, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

ఎన్ఎంఎస్ఎస్ దరఖాస్తు గడువు
15 వరకు పొడిగింపు

కాకినాడ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 7న జరిగే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎస్ఎస్)కు దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్టు డీఈవో పి.రమేష్ తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తును ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ బీబీబీ.ఛ్ట్చ్ఇజీలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రింటెడ్ నామినల్ రోల్, ఒరిజనల్ ఎస్‌బీఐ కలెక్ట్ రశీదును జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈ నెల 18వ తేదీలోపు సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి ధ్రువపత్రాలు అవసరంలేదు కానీ పరీక్ష రాసే సమయానికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు వెబ్‌సైట్‌లో కానీ, డీఈవో కార్యాలయంలో కానీ సంప్రదించాలని కోరారు.



చినరాజప్పకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

శతాయుష్మ

ఎమ్మెల్యే చినరాజప్పకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు

సామర్లకోట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప తన సతీమణి అనురాధ, కుమారుడు రంగనాగ్, కోడలు, మనుమడుతో బుధవారం కలిశారు. టీడీపీ వీర విధేయులైన అతికొద్దిమంది నాయకుల్లో చినరాజప్ప ఒకరని ముఖ్యమంత్రి అభినందించి శతాయుష్మ అంటూ దీవించారు. విజయనగరం పర్యటనలో ఉన్న పలువురు మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు పుట్టినరోజు జరుపుకున్న ఎమ్మెల్యే చినరాజప్పకు శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకి రాజప్ప కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.



చినరాజప్ప కుటుంబ సభ్యులతో సీఎం




మహాలక్ష్మీ దేవిగా విశేష అలంకరణలో ఐశ్వర్యాంబిక, అమ్మవారి పాదుకలు చూపిస్తున్న స్వామి పరిపూర్ణానంద సరస్వతి

వైభవోపేతం...
మహాశక్తి యాగం

మహాలక్ష్మీ దేవిగా దర్శనమిచ్చిన ఐశ్వర్యాంబిక అమ్మవారు

సర్పవరం జంక్షన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ శ్రీపీఠం గోశాల ప్రాంగణంలో స్వామి పరిపూర్ణానంద సరస్వతి ఆధ్వర్యంలో జరుగుతున్న 3వ మహాశక్తి యాగం బుధవారం పదో రోజుకు చేరుకుంది. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ఐశ్వర్యాంబిక అమ్మవారిని మహాలక్ష్మీ దేవిగా అలంకరించి సూక్త, మహాలక్ష్మి హోమాన్ని విశేష ద్రవ్యాలతో అత్యంత వైభవంగా జరిపారు. స్వామీజీ భక్తులకు అనుగ్రహభాషణ చేస్తూ... లింగ భేదం లేనిది అమ్మతత్వం అన్నారు. స్త్రీ గర్భం ధరించి ఆడ/మగ మగ బిడ్డలను ప్రసవిస్తుందన్నారు. అండపిండ బ్రహ్మాండాలకు జనని అయిన అమ్మకు లింగ భేదం ఏముంటుందన్నారు. లలితా సహస్రాన్ని చదివి అర్థం చేసుకుంటే దంపతులు జీవితంలో విడాకుల జోలికి వెళ్లరన్నారు. లలితలో స్త్రీ గొప్పతనాన్ని పురుషుడు గుర్తించి తీరతాడన్నారు. 9వ రోజునే వందకోట్లు కుంకుమార్చన పూర్తి చేసుకుని పదో రోజున అదనంగా కుంకుమార్చన అమ్మ ఆశీస్సులు, మహిళల భాగస్వామ్యంతో పూర్తి చేసుకున్నామన్నారు. గురువారం పూర్ణాహుతితో యాగం ముగుస్తుందన్నారు. నిర్వహణలో లక్షలాది మందికి ఆహారం తయారుచేసిన వంట బ్రాహ్మణులు, సిబ్బంది, లైటింగ్, టెంట్లు, ఎల్ఈడీ, లైవ్, సౌండ్ సిస్టమ్, శానిటేషన్ వర్కర్లు, వలంటీర్లు, సేవకులు, సంఘ సభ్యులు, దాతలు, ప్రభుత్వ అధికారులకు స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



లలితా సహస్రనామ కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నమో వేంకటేశాయ!



వర్చువల్‌గా న్యూఢిల్లీ నుంచి విమాన సర్వీసును ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ పురందేశ్వరి

- రాజమండ్రి-తిరుపతి మధ్య విమాన సర్వీసు ప్రారంభం
- వర్చువల్ ద్వారా న్యూఢిల్లీ నుంచి ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- మధురపూడిలో జెండా ఊపి తొలి సర్వీస్ ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- తొలి మూడునెలలపాటు టిక్కెట్ ధర రూ.1999, రూ.4000

కోరుకొండ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి-తిరుపతి మధ్య నూతన విమాన సర్వీసును బుధవారం ఢిల్లీనుంచి కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వర్చువల్‌గా ప్రారంభించారు. అలయన్స్ ఎయిర్ సంస్థ ఆధ్వర్యంలో వారానికి మూడు రోజులు(మంగళ, గురు, శని వారాలు) రాజమండ్రి నుంచి తిరుపతి మధ్య ఈ విమాన సర్వీసులు నడవనున్నాయి.ఉదయం 7.40గంటలకు తిరుపతిలో బయలుదేరి 9.25గంటలకు రాజమండ్రి చేరుకుని, ఉదయం 9.50 గంటలకు రాజమండ్రిలో బయలుదేరి ఉదయం 11.20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ విమాన సర్వీసు ప్రారంభంతో రాజమండ్రి-తిరుపతి మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. ఢిల్లీనుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎయిర్పోర్ట్ నుంచి రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్, అర్బన్, రాజానగరం, అనపర్తి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ కేఎన్ శ్రీకాంత్, అలయన్స్ ఎయిర్ వైమానిక సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఇది రాజమండ్రివాసులకు ఓ మంచి కానుక అన్నారు. రాజమండ్రి విమానాశ్రయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఢిల్లీ, ముంబైకి కూడా విమాన సర్వీసులు గతంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడు అవి దేశంలోనే అత్యధిక డిమాండ్ ఉన్న ఎయిర్ సర్వీసులుగా నిలిచాయన్నారు. ఉభయగోదావరి జిల్లా వాసులందరికీ సాంస్కృతిక రాజధాని రాజమండ్రినుంచి ఆధ్యాత్మిక రాజధాని తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఒక కానుకగా ఆయన అభివర్ణించారు. రాజమండ్రినుంచి తిరుపతికి విమాన టికెట్లు మొదలు పెట్టగానే వెంటనే టికెట్లు అన్నీ బుక్ అయిపోయాయి. డిమాండ్ ఉన్న మార్గాల్లో టికెట్లు రేట్లు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రాజమండ్రి నుంచి తిరుపతి వరకు నడిచే విమాన సర్వీసులో మూడు నెలల పాటు మొదటి 35 సీట్లు రూ.1999, తర్వాత 35 సీట్లు రూ.4000కు అందించడం జరుగుతుందన్నారు. రాజమండ్రి ఎయిర్పోర్టులో 2వ టెర్మినల్ కూడా నూతనంగా నిర్మిస్తున్నాం. పనులు చురుగ్గా సాగుతున్నాయని త్వరలోనే అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజమండ్రి నుంచి షిరిడి, గోవా, అహ్మదాబాద్, వారాణసీ, ఇతర ప్రాంతాలకు కూడా ఎయిర్‌సర్వీసులు ప్రారంభించాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుకుంటున్న నేపథ్యంలో వాటిని కూడా ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. బెంగళూరుకు ఇప్పటికే ఒక ఎయిర్ సర్వీసు నడుస్తోందనీ, వీటికి అదనంగా వేరొక సర్వీస్‌ని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో రాజమండ్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రాజమండ్రి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజలు ఎప్పటి నుంచో తిరుపతికి ఒక విమాన సర్వీసు ఉండాలని కోరుకున్నారనీ, వారి కోరిక మేరకు తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రాజమండ్రి నుంచి తిరుపతికి వెళ్లడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకురాగానే రెండు, మూడు నెలలు గడువు ఇవ్వండి అని అడిగి అలయన్స్ సంస్థతో మాట్లాడి ఈరోజు విమాన సర్వీసును ఏర్పాటు చేశారన్నారు.



రాజమండ్రి-తిరుపతి మధ్య నూతన విమాన సర్వీసు తొలి బోర్డింగ్ పాస్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల, బత్తుల, ఆదిరెడ్డి, నలమిల్లి, ఎమ్మెల్సీ సోము

ఎయిర్‌పోర్టులో ఘనంగా..

రాజమండ్రి ఎయిర్‌పోర్టులో తిరుపతి విమాన సర్వీసు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈ ఫ్లైట్‌పై వాటర్ క్యాన్ ఆన్ చేసి స్వాగతం పలికారు. బోర్డింగ్ పాస్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు లాంఛనంగా అందజేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రాజమండ్రినుంచి తిరుపతికి విమాన సర్వీసును రాజమండ్రి ప్రాంత వాసుల చిరకాల కోరిక అని పేర్కొన్నారు. ఆ కోరికను కార్యరూపం దాల్చేలా చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి నుంచి ఎయిర్ కనెక్టివిటీ పెరుగుదలకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్, దేశవ్యాప్తంగా విమాన సర్వీసుల ద్వారా వివిధ రాష్ట్రాలకు అనుసంధానిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి నుంచి షిరిడి, గోవా, అహ్మదాబాద్, వారాణసీ, కొచ్చిన్‌లకు కూడా విమాన సర్వీసులు ప్రారంభించాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు కోరారు. అనంతరం రాజమండ్రి నుంచి తిరుపతికి పూర్తి ఆక్యుపెన్సీతో బయలుదేరిన విమాన సర్వీసును మంత్రి కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు.

కోనసీమలో ఏ అభివృద్ధి పని చూసినా
బాలయోగే గుర్తొస్తారు: ప్రజాప్రతినిధులు



జీఎంసీ బాలయోగి ఘాట్‌లో నివాళులర్పించిన మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు ఆనందరావు, సుబ్బరాజు, ఎమ్మెల్సీ రాజశేఖరం

- ఘనంగా బాలయోగి జయంతి
- అమలాపురంలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యేల నివాళులు

అమలాపురం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ దివంగత స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి వేడుకలు జిల్లావ్యాప్తంగా బుధవారం ఘనంగా జరిగాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. లోక్‌సభలో టీడీపీ విప్, ఎంపీ హరీష్‌మా ధుర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తొలుత అమలాపురంలోని తమ నివాసగృహంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం బాలయోగి స్వగ్రామమైన ఎదుర్లంకలో బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలు ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసిన తర్వాత అమలాపురంలోని నల్లవంతెన వద్దనున్న జీఎంసీ బాలయోగి ఘాట్‌కు చేరుకుని జిల్లా టీడీపీ సహా వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, శాసనమండలి మాజీ డిప్యూటీ స్పీకర్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, టీడీపీ రాష్ట్ర నాయకులు మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రైతువిభాగంఅధ్యక్షుడు మట్టా మహాలక్ష్మీప్రభాకర్‌తోపాటు భారీసంఖ్యలో టీడీపీ నాయకులు నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్అధికారి జయ వెంకటలక్ష్మి తదితరులు బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ కోనసీమ సర్వతోముఖాభివృద్ధికి దివంగత నేత బాలయోగి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఈప్రాంతంలో అభివృద్ధి చూస్తే నాటి బాలయోగి చేసిన అభివృద్ధే గుర్తుకు వస్తుందన్నారు.

ఆర్టీవో కార్యాలయం వద్ద నివాళులు

అమలాపురంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంవద్ద బాలయోగి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆర్టీవో దేవిశెట్టిశ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్‌బాలయోగి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, దాట్లసుబ్బరాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, టీడీపీ నాయకులు మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు పాల్గొన్నారు.



రవాణాశాఖ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

జీఎస్టీ తగ్గింపుతో ఆక్వా రైతులకు లాభాలెన్నో

మత్స్య శాఖ జిల్లా అధికారి కృష్ణారావు

కాకినాడ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపు వల్ల ఆక్వా రైతులకు సీడ్, మేత, రసాయనాల కొనుగోలులో రాయితీ లభిస్తుందని మత్స్య శాఖ జిల్లా అధికారి వి.కృష్ణారావు పేర్కొన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ వల్ల కలిగే లాభాలపై బుధవారం జగన్నాథపురంలోని స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ హాలులో కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ సహకారంతో ఆక్వా రైతులకు, సముద్రంలో చేపల వేట చేసే మత్స్యకారులకు, మత్స్య సహకార సంఘాల నాయకులకు జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. మత్స్య శాఖ జిల్లా అధికారి కృష్ణారావు, సహాయ సంచాలకులు కరుణాకరరావు, శ్రావణి, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనరు లక్ష్మి, జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షుడు బలసాడి రంగారావు ప్రసంగించారు. జీఎస్టీ తగ్గింపుపై పోస్టర్ విడుదల చేశారు. మత్స్య అభివృద్ధి అధికారి నూకరాజు, ఉమామహేశ్వరరావు, మధుబాబు, ఆక్వా రైతులు, మత్స్యకార సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మత్స్య శాఖ జిల్లా అధికారి కృష్ణారావు

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
గురువారం 2 అక్టోబరు 2025 | 7







దేవీచౌక్‌లో అమ్మవారికి కుంకుమ పూజలు చేస్తున్న దృశ్యం.. భక్తుల రద్దీ

మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

దేవీచౌక్‌లో అంబరాన్నంటిన దసరా సంబరాలు.. పోటెత్తిన భక్తజనం

రాజమహేంద్రవరంసిటీ, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా విజయదశమి ఉత్సవాలు జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికే ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాల వద్ద ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. అలాగే ప్రసిద్ధి చెందిన అమ్మవారి ఆలయాల వద్ద వైభవంగా దసరా సంబరాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. నిడదవోలు కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో తొమ్మిదో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా రాజమహేంద్రవరం దేవీచౌక్‌లో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు, అర్చనలు జరిగాయి. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు తుది దశకు చేరుకోవడంతో భక్తులు భారీగా ఇక్కడకు తరలివస్తున్నారు. ఆలయం వద్ద భారీ సెట్టింగ్‌లు, విద్యుత్ దీపాలంకరణ, దేవతామూర్తుల చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో బుధవారం రాజమహేంద్రవరం, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. గురువారం దశమి వేడుకలకు సర్వం సిద్ధం చేశారు.





తిరుపతి విమానానికి వాటర్ క్యాన్ ఆన్‌తో స్వాగతం.. జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు

నమో వేంకటేశాయ!

రాజమండ్రి- తిరుపతి మధ్య విమాన సర్వీసు ప్రారంభం

మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు

10

భూగర్భ జలాల మెరుగుదలకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

రాజమహేంద్రవరం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా, సహేతుక విధానంలో ముందడుగు వేయడానికి సమగ్ర నివేదికను సిద్ధంచేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం సంబంధిత శాఖలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపునకు ముందుగా వాస్తవ పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలోని 478 చెరువులకు సంబంధించి వివరాలు అందాయని, మిగతా 843 చెరువుల పరిస్థితిని వారంలో నివేదించాలన్నారు. మండల స్థాయిలో నీటి పారుదల, డ్వామా, భూగర్భ జలాల శాఖలతో కూడిన బృందం సమగ్ర వివరాలను సేకరించడంలో స్థానిక రైతాంగాన్ని కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. మట్టి తొలగింపు, కాలువలకు మరమ్మతులు, చెరువులు, జలాశయాల పునరుద్ధరణ, పరీవాహక ప్రాంతాల అభివృద్ధి వంటి చర్యల ద్వారా భూగర్భ జలాల్లో పెరుగుదలను సాధించే అవకాశం ఉందని కలెక్టర్‌కి అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జేసీ మేఘస్వరూప్ పాల్గొన్నారు.



నిడదవోలు పట్టణం తీరుగూడెంలో బుధవారం జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న మంత్రి దుర్గేష్

జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి

రూ.15 వేలు ఆదా

: నిడదవోలులో మంత్రి దుర్గేష్

నిడదవోలు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు విస్తృత లాభాలు చేకూరుతాయని మంత్రి దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని తీరుగూడెంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఇంటింటా పాంప్లేట్లు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రతి కుటుంబానికి సుమారు రూ.15 వేల వరకు ఆదా అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై, ఇతర వస్తువులపై జీఎస్టీ గణనీయంగా తగ్గిందన్నారు. ఈ కార్యక్రమాలకు ముందు అంబేడ్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు విప్లవాత్మకమైన మార్పు

నిడదవోలు, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయ్యిందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు విప్లవాత్మకమైన మార్పు అని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని తీరుగూడెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో 35 వేల మందికి రూ.15.31 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఇచ్చిన హామీకి కట్టుబడి పెన్షన్లు అందిస్తోందన్నారు. మునిసిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి పాల్గొన్నారు.

జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై విస్తృత ప్రచారం చేయాలి

- కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం రూరల్ అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 22 నుంచి ప్రభుత్వం అమలులోకి తెచ్చిన జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. అక్టోబరు 19 వరకు వివిధ రూపాల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు, అనుబంధ శాఖల సిబ్బంది ప్రజల్లోకి వెళ్లి తగ్గించిన ధరల లభ్యతపై స్పష్టత కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఉత్పత్తులు తగ్గించిన రేట్లలో అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని చెప్పారు.. రూరల్ మండలం హుకుంపేట పంచాయతీ పరిధిలోని కాపులపేటలో కొలపాటి మంగాయమ్మకు వృద్ధాప్య పించను అందజేశారు. అలాగే జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మూర్తి, మండల ప్రత్యేకాధికారి జ్యోతి, ఎంపీడీవో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, పంచాయతీ కార్యదర్శి కాశీవిశ్వనాథం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



హుకుంపేటలో మంగాయమ్మకు పింఛను అందజేసి, మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి

తొలి రోజున 93 శాతం పింఛన్ల పంపిణీ

రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జిల్లాలో తొలి రోజు బుధవారం రాత్రి 8 గంటల సమయానికి 93.67 శాతం పూర్తి చేశారు. జిల్లాలో వివిధ కేటగిరీల్లో 2,35,502 మంది లబ్ధిదారులు ఉండగా 2,20,592 మందికి రూ.96 కోట్ల 18 లక్షల 75 వేలను అందజేశారు. రాజమహేంద్రవరం అర్బన్ మండలం తొలి స్థానంలో నిలవగా.. గోపాలపురం, కోరుకొండ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

కొవ్వూరు గోష్పాద క్షేత్రం వద్ద వరద గోదావరి



ఉధృతంగా వరద గోదావరి

కొవ్వూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో అఖండ గౌతమీ గోదావరి ఉప్పొంగి ఉరకలు పెడుతోంది. కొవ్వూరు గోష్పాద క్షేత్రం వద్ద గోదావరి వరద నెమ్మదిగా పెరుగుతోంది. క్షేత్రంలోని స్నానఘట్టాలు పూర్తిగా నీట మునిగాయి. మరో రెండు అడుగులు పెరిగితే క్షేత్రంలోని ఆలయాల చుట్టూ వరద నీరు చేరుతోంది. నదీ పరీవాహక ప్రాంతాల్లోని వాగులు, వంకలు, ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో కొవ్వూరు, రాజమహేంద్రవరం మధ్య అఖండగౌతమీ గోదావరి సుడులు తిరుగుతూ హోరున ప్రవహిస్తోంది. దీంతో ఏ సమయంలో ఏ ప్రమాదం ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. నదీ తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో మళ్లీ వర్షాలు పడితే పరిస్థితులు మరింత ఆందోళనకరంగా ఉంటాయని జలవనరులశాఖ అధికారులు చెబుతున్నారు. గోష్పాదక్షేత్రంలో నదీలో ఎవ్వరినీ దిగకుండా పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. పిల్లగట్టు స్థాయికి పెరిగి ప్రవహిస్తున్న వరద గోదావరిని చూడడానికి పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు గోష్పాదక్షేత్రానికి చేరుకుంటున్నారు. అటు గోష్పాదక్షేత్రంలో స్నానఘట్టాలు పూర్తిగా నీట మునిగాయి. క్షేత్రంలో సుందర సాయి మందిరం చుట్టూ వరద నీరు చేరింది.



లక్షన్నరకు చేరువలో వెండి!

రోజురోజుకు మెరిసిపోతున్న బంగారం ధరలు

రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : వెండి ధరలు తళతళ మెరిసిపోతున్నాయి. కిలో వెండి ధర కేవలం 9 నెలల్లో సుమారు రెట్టింపు అయింది. ఈ ఏడాది జనవరి 1న రూ. 88,400గా ఉన్న ధర ఉన్న కిలో వెండి ధర మంగళవారం ఏకంగా రూ.1 లక్షా 49వేల 200 అయింది. ఇక కేవలం 800 పెరిగితే రూ.లక్షన్నర అయిపోతుంది. ఇటీవల వెండి ధరలు కూడా వెనక్కి ఒక్క అడుగు వేస్తే ముందుకు పది అడుగులు వేసినట్టు కనిపిస్తోంది. అటు బంగారం ధరలు కూడా రోజురోజుకు మెరిసిపోతున్నాయి. ఇవాళ 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం రూ.1,09,300కి చేరింది. అంటే కేవలం ఒక గ్రాము బంగారం 10 వేల 930 పలు కుతోంది. 10 గ్రాముల 24 క్యారెట్ ధర రూ.1,19,240 చేరింది. ఒక గ్రాము 24 క్యారెట్ బంగారం ధర రూ.11,924 పలుకుతోంది. ఈ ధరలు ఇలా ఎంత పెరుగుతాయో అంచనా ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఐనా మార్కెట్‌లో వినియోగదారులు బంగారాన్ని కొంటున్నారు.

ఏఎస్పీ అర్జున్ ఉద్యోగ విరమణ



రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్)గా విధులు నిర్వర్తిస్తున్న ఎల్.అర్జున్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్పీ నరసింహ కిషోర్ సత్కరించారు. ఆయన సర్వీసులో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అలాగే ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐ డి.నాగేశ్వరరావును కూడా సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ఎన్‌బీఎం మురళీకృష్ణ, ఏవీ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



ఖాదీ సంత బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ సోము

స్వదేశీ స్ఫూర్తినింపడానికే ఖాదీ సంత

నేడు, రేపు జరిగే సంతను విజయవంతం చేయండి : ఎమ్మెల్సీ

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య పోరాటంలో స్వదేశీ నినాదం గట్టిగా పనిచేసిందని, ఇప్పుడు వికసిత్ భారత్ కోసం స్వదేశీ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్తా గురు, శుక్రవారాల్లో ఖాదీ సంతను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలిపారు. రాజమహేంద్రవరంలో సుబ్రహ్మణ్యం మైదానంలో బుధవారం ఓకల్ ఫర్ లోకల్ పేరిట ఖాదీ సంతలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి. నాగేంద్ర, నాయకులు తపన చౌదరి, బొమ్ముల దత్తు, రొంగలి గోపి, అడబాల రామ్మకృష్ణ, నర్శిపల్లి హారిక, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, యానాపు యేసు, కాలేపు సాయి, వీరాంజనేయులు, కురగంటి సతీష్, బోడపాటి ముత్యాలరావు, మద్దిపాటి రజిని, శెట్టిపల్లి శివనాగరాజులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో సోము మాట్లాడుతూ ఖాదీయే కాకుండా స్వదేశీ ఉత్పత్తులు ఏవైనా వినియోగించుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించడానికే ఇది నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో 10 సీసీఐలకు తాత్కాలిక అనుమతులు

- జిల్లా కలెక్టర్ కీర్తి

రాజమహేంద్రవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బాలల సంరక్షణ సంస్థ (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్-సీసీఐ)ల రిజిస్ట్రేషన్లకు 22 దరఖాస్తులు వచ్చాయని, 10 సంస్థలకు తాత్కాలిక అనుమతులు మంజూరు చేశామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. బొమ్మూరులోని కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సిఫార్సు కమిటీ సమావేశం బుధవారం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి చేకూరి మట్లాడుతూ చైల్డ్ హోమ్‌లలో ఉన్న పిల్లల్లోని సృజనాత్మక శక్తిని గుర్తించి, ఆ దిశగా వారిని ప్రోత్సహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 18ఏళ్లు నిండి చదువు పూర్తి చేసుకున్న వారికి వికాస ద్వారా ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రస్తుతం మూడు ప్రభుత్వ, ఏడు ప్రైవేటు హోమ్‌లకు మాత్రమే అనుమతి ఇచ్చామన్నారు. మిగతావారు లోపాలను సరిదిద్దుకొని మళ్లీ దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు ఉందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్, అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆర్థిక భద్రతగా పింఛన్లు

● ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు


పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

తాళ్లపూడి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని మలకపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరారవు పింఛన్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్తిగా నిస్సహాయస్థితిలో మంచం పైనే జీవనం సాగించే దివ్యాంగులకు ఆర్థిక భద్రతగా కూటమి ప్రభుత్వం 15 వేల రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధాప్య పింఛను 4 వేల రూపాయలు, వికలాంగులకు 6వేలరూపాయలు, డయాలసిస్ పేషెంటులకు 10వేల రూపాయలు, పూర్తిగా మంచానికే పరిమితమైనవారికి 15వేల రూపాయలు పింఛను అందిస్తున్నామన్నారు. అనంతరం మలకపల్లిలో ఎన్‌ఆర్‌జీఈఎస్ నిధులలో 40లక్షల రూపాయలతో నిర్మించే రెండు సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకి పలువురు అనేక సమస్యలు తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు తీర్చాలని కోరారు. ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ డ్రైనేజీ పనులకు కొన్ని సర్వర్ సమస్యలు ఉన్నాయని త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మలకపల్లి సొసైటీ అధ్యక్షుడు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, ఏఎంసీ నాదేళ్ల శ్రీరాం, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, మద్దుకూరి ప్రకాశం, యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, సిద్దా దుర్గారావు కూటమి నాయకులు పాల్గొన్నారు.


డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

● డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులకు సత్కారం

కొవ్వూరు, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): విద్యారంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా, ఉపాధ్యాయ నియామకాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సత్కరించారు. బుధవారం కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పట్టణ, మూడు మండలాల నుంచి మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన 53 మంది ఉపాధ్యాయులను శాలువాలుకప్పి సత్కరించా రు. కటూమి ప్రభుత్వం ఎన్నికల ముందుఇచ్చిన హామీలను నిలబెట్టుకుందన్నారు. డీఎస్సీపై చిత్తశుద్ధి ఉన్న మంత్రి లోకేష్ అన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, సూరపనేని చిన్ని, రంజిత్, నారాయణ, సత్యేంద్ర, పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

నిడదవోలు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నిడదవోలు సమిశ్రగూడెంపైన ఉన్న ఆర్వోబీపై నుంచి బుధ వారం సుమారు 70 సంవత్సరాల వయస్సు గ ల వృద్ధుడు గోదావరి పశ్చిమ డెల్టా కాలువలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. పక్కనే ఉన్న స్థానికుడు వాలా వెంకటేశ్వర్లు కాలువలోకి దూకి వృద్ధుడిని రక్షించాడు. వృద్ధుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన రేగడి సింహాచలంగా గుర్తించారు. ఒంటరితనంతో చూసేవారులేక కాలువలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు సమాచారం.

జీఎస్టీ తగ్గింపుతో అందుబాటులో యంత్ర పరికాలు

● వ్యవసాయశాఖాధికారి కమలరాజు


యాదవోలులో సబ్సిడీపై వచ్చిన డ్రోన్‌ను రైతులకు అందజేస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

దేవరపల్లి, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ తగ్గించటం వల్ల రైతులకు తక్కువ ధరలకు యంత్ర పరికరాలు అందుతున్నాయని దేవరపల్లి వ్యవసాయశాఖాధికారి కె.కమలరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవరపల్లి మండలంలోని యాదవోలు, చిన్నాయి గూడెం గ్రామాల్లో రైతులకు వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, డ్రోను తదితరాలపై తగ్గిన జీఎస్టీ ధరల వలన రైతులకు మేలు జరుగుతుందన్నారు. యాదవోలు, చిన్నాయిగూడెం గ్రామాల్లో జీఎస్టీపై ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగవెంకట వరప్రసాద్, సొసైటీ చైర్‌పర్సన్ గన్నమని గోపాలకృష్ణ, టీడీపీ నాయకులు ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గింపు

ఉండ్రాజవరం(ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు జీఎస్టీ తగ్గింపును రైతులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.రాజారావు పేర్కొన్నారు. బుధవారం చివటంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపుపై రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయానికి సంబంధించిన ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్ర పరికరాలు, బయోపెస్టిసైడ్, పాలక్యాన్‌లు, స్ప్రింకర్లుకు 12శాతం నుంచి 5శాతానికి తగ్గినట్లు తెలిపారు. టైర్లు, విడిభాగాలు, డ్రోన్‌లపై 18శాతం నుంచి 5శాతానికి జీఎస్టీ మినహాయింపు లభిస్తుందని ఏవో రాజారావు వివరించారు. కార్యక్రమంలో భాగంగా రైతులు ట్రాక్టర్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ముళ్లపూడి చినవెంకటపాండురంగా రావు, రైతులు కుదప రమేష్, ఈడ్పుగంటి పాండురంగారావు, గారపాటి రాముడు, బొబ్బా చిన్న, చిలుకూరి సత్యనారాయణ, సొసైటీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

గేదెలలో అంతుపట్టని వ్యాధులు

● నామమాత్రంగా అధికారుల పర్యవేక్షణ

తాళ్లపూడి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దేవం గ్రామంలో అంతుబట్టని వ్యాధి గేదెలు మృతి చెందుతున్న పరిస్థితితో నేటికీ కొనసాగుతున్నాయి. పశు సంవర్ధకశాఖ అధికారుల పర్యవేక్షణ కొనసాగుతున్నప్పటికీ కలెక్టరు కీర్తి చేకూరి నిర్ణయంతో రైతుల్లో ఒకింత ధైర్యం చేకూరింది. మృతి చెందుతున్న చూడి గేదెలు, ఈనిన గేదెలు మాత్రమే అని గుర్తించి ఆ దిశగా వైద్య సేవలు అందించారు. పాడి రైతులకు ఇబ్బందులు తప్పలేదు. చికిత్స పొందుతున్న గేదెలు కూడా రోగం బారిన పడటం సర్వసాధారణంగా మారింది. రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి అధికారులు వచ్చి పరిశీలించిన తరువాత మరో 5గేదెలు వ్యాధిబారినపడ్డాయి. తాజాగా గ్రామానికి చెందిన ముత్యాల రాంబాబుకు చెందిన మరో రెండు గేదెలు వ్యాధి బారిన పడ్డాయి. దీంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

వృద్ధులను ప్రతిఒక్కరూ ఆదరించాలి

దేవరపల్లి, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): వృద్ధులను ప్రతీఒక్కరూ ఆదరించి గౌరవించాలని దేవరపల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు పెందుర్తి రామరహిత అన్నారు. దేవరపల్లిలో లయన్స్‌క్లబ్ రాష్ట్ర శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాధ్ స్వగృహంవద్ద వృద్ధుల దినోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా దేవరపల్లికి చెందిన తీగల బాలరామయ్య ఉండవల్లి కృష్ణారావు, సుంకర సుబ్రహ్మణ్యాలను సత్కరించారు. లయన్స్‌క్లబ్ రాష్ట్ర శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాధ్ మాట్లాడుతూ వృద్ధులు మెడిటేషన్, యోగాశనాలు, చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చన్నారు. సుమంత్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ సుమంత్, లయన్స్‌క్లబ్ సభ్యులు వెంకన్న బాబు, జ్యేష్ట సతీశ్, నవీన్ పాల్గొన్నారు.

వృద్ధుల సమస్యలు న్యాయసేవ కమిటీలతో పరిష్కారం

ఉండ్రాజవరం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వృద్ధుల సమస్యలు ఉంటే మండల న్యాయసేవ కమిటీల ద్వారా పరిష్కరించుకోవచ్చని తణుకు కోర్టు న్యాయవాదులు కామన మునిస్వామి, కౌరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఉండ్రాజవరంలో బుధవారం వృద్ధుల ఆశ్రమంలో సీనియర్ సిటిజన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముసలి తల్లి దండ్రులను గౌరవించడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజనాల జనార్థన్, అంగజాల అజయ్‌కుమార్, పారా లీగల్ వాలంటీర్ కాకర్ల నరసన్న(నాని), ఆశ్రమ నిర్వహకులు కుదప చక్రపాణి, మల్లిన రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గాయపర్చిన ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు

కొవ్వూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): బైక్‌పై వెళుతున్న వ్యక్తిని కర్రతో కొట్టి దాడిచేసిన సంఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు కొవ్వూరు పట్టణ ఏఎస్ఐ జి.జి.ప్రకాష్ తెలిపారు. కొవ్వూరు పట్టణానికి చెందిన సింగులూరి సురేష్ ఫైనాన్స్ కంపెనీలో కలెక్షన్ గుమస్తాగా పనిచేస్తున్నాడు. సెప్టెంబరు 30న స్థానిక ఏసీఆర్ లాడ్జి సమీపంలో కిళ్లీషాపు వద్దకు కలెక్షన్‌కు బైక్‌పై వెళుతుండగా జొన్నకూటి రమేష్, ఉష, వంశీ, రాహుల్, రమేష్ కుమారుడు కలిసి కర్రతో కొట్టారు. దీంతో కింద పడిపోయిన సురేష్‌ని స్థానికులు ఇంటికి తీసుకువెళ్లారు. చికిత్సనిమిత్తం కొవ్వూరు ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రి సమాచారం మేరకు సురేష్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

దేవరపల్లి, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దేవరపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి హేమ స్మిత పేర్కొన్నారు. దేవరపల్లిలో బుధవారం స్వచ్ఛహీసేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం పొగాకుబోర్డు అధికారులు, రైతులు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మహిషాసురమర్దినిగా బాలాత్రిపురసుందరి

కొవ్వూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో ఉన్న బాలాత్రిపుర సుందరీ అమ్మవారు దసరా ఉత్సవాలు 10వ రోజు మహిషాసురమర్థిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు సుందరగణేష్ ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారిని మహిషాసురమర్థినిగా అలంకరించారు.గ్రామదేవత కొవ్వూరమ్మ అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని సంఘం అధ్యక్షుడు నాళం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూరగాయలతో శాఖంబరిగా అలంకరించారు.

కోట సత్తెమ్మకు ప్రత్యేక పూజలు



నిడదవోలు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో ఉన్న కోటసత్తెమ్మ దేవస్థానంలో జరుగుతున్న దేవీ నవరాత్రి మహోత్సవాల భాగంగా 9వ రోజు బుధవారం మహార్నవమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి నిత్యాభిషేకం, ప్రత్యేక సహస్రనామ కుంకుమ పూజలు, చండీ పారాయణం, సాయంత్రం హోమం నిర్వహించారు. అనంతరం లింగంపల్లికి చెందిన నీలాలమ్మ దుర్గమ్మ కమిటీకి చెందిన భవానీలు అమ్మవారికి సారె సమర్పించారు.

దేవరపల్లి(ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూడు బొమ్మల సెంటర్ వద్ద సౌభాగ్య దుర్గాంబిక ఆలయంలో, పల్లపువీధి రామాలయంవద్ద, బాలదుర్గమ్మ ఆలయం వద్ద అమ్మవారికి మహిషాసురమర్థినిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు.

రీ సర్వేపై అవగాహన ర్యాలీ

తాళ్లపూడి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లపూడి, కుకునూరు గ్రామాలలో ఈనెల 3వ తేదీ నుంచి చేపట్టే భూముల రీ సర్వే కార్యక్రమానికి రైతులు అంతా సహకరించాలని తహసీల్దార్ లక్ష్మీలావణ్య అన్నారు. తాళ్లపూడి పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రీ సర్వే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ ముందుగా డ్రోన్‌లతో గుర్తించిన పొలాల సరిహద్దుల గురించి రైతులకు తెలిపామన్నారు. అనంతరం రీ సర్వేపై అవగాహన ర్యాలీని నిర్వహించారు.